ఘనంగా గార్లపాటి సాహిత్య పురస్కారాలు ప్రదానం

విశాలాంధ్ర -తిరుపతి : తెలుగు సాహిత్య రంగంలో విశేష కృషి చేసిన పలువురు కవులు, రచయితలను పురస్కారాలతో సత్కరించడం వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం గొప్ప విషయమని స్విమ్స్ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆర్.వి . కుమార్ అన్నారు.గురువారం ఉదయం తిరుపతి నగరంలోని రాస్ భవనంలో విశ్వశ్రీ సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు గార్లపాటి దామోదర నాయుడు వారి తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం గార్లపాటి సాహిత్య పురస్కారాలు ప్రతి ఏడాది ఐదు మంది సాహితీ వేత్తలకు, మరియు ఉత్తమ రైతు పురస్కారాలు ఇద్దరు రైతులకు శ్రీ ఏనుగు అంకం నాయుడు గారికి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం రైతు పురస్కారాలు ఇవ్వడం ఆనవాయితీ.అందులో భాగంగా ఆచార్య గల్లా చలపతి జ్ఞాపకార్థం కంపల్లె రవిచంద్రన్, ఆచార్య కోసూరి దామోదర నాయుడు లు సంయుక్తంగా ఆచార్య సర్వోత్తమ రావుకి,ఆచార్య జక్కంపూడి మునిరత్నంకి ఇవ్వగా, గార్లపాటి దామోదర నాయుడు తాత, తల్లి, తండ్రి పేరిట డాక్టర్ నెమిలేటి కిట్టన్న, డాక్టర్ మాలేపట్టు పురుషోత్తమాచారి, యం.ఆర్. అరుణకుమారిలకు సాహితీ పురస్కారాలు ఇవ్వగా, ఏనుగు అంకమనాయుడు తల్లిదండ్రులు జ్ఞాపకార్థం పసపల హరికృష్ణా రెడ్డి, సురేష్ రెడ్డిలకు రైతు పురస్కారాలు ప్రదానం చేసి, జ్ఞాపిక , శాలువాతో పాటు నగదు బహుమతి అందించారు.ఈ సందర్భంగా కార్యక్రమం ప్రారంభంలో ఆచార్య సర్వోత్తమ రావు రాసిన విభూతి యోగం, డాక్టర్ చిన్నావుల వెంకట రాజారెడ్డి రాసిన వేంకటేశ్వర ద్విశతి పుస్తకాలను ఆవిష్కరించారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖాధిపతి రాజేశ్వరమ్మ పురస్కార గ్రహీతలందరికీ అధ్యయన శాఖ తరపున సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్విమ్స్ డీన్ డాక్టర్ అల్లాడి మోహన్ , భారతీయ విద్యా భవన్ సత్యనారాయణ,విశ్వశ్రీ సాహితీ సమాఖ్య ప్రతినిధులు ఆకుల మల్లేశ్వరరావు, శతావధాని ఆముదాల మురళి,డాక్టర్ మన్నవ గంగాధర ప్రసాద్, సాహితీ కురువృద్ధులు కట్టమంచి బాలకృష్ణా రెడ్డి, విశ్రాంత ఆచార్యులు దామోదర నాయుడు, మునిరత్నం , రచయితలు మౌని, కలువగుంట రామమూర్తి, పేరూరు బాలసుబ్రమణ్యం,గోవిందయ్య, సుమనశ్రీ, సహదేవనాయుడు,అరసం అధ్యక్షులు యువశ్రీ మురళి, తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్ష, కార్యదర్శులు గంగవరం శ్రీదేవి, టెంకాయల దామోదరం, సుభద్ర, మాధవి, తేజోవాణి తదితరులు పాల్గొన్నారు.

శివయ్య సేవలో రామనాథపురం ఎమ్మెల్యే ముత్తురామలింగం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం తమిళనాడు రాష్ట్రం రామనాథపురం శాసనసభ్యులు ముత్తు రామలింగం దర్శించుకున్నారు. ఈయనకు ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్ రాయల్ స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ స్వామి సన్నిధిలో వేద పండితులచే ఆశీర్వచనం ఇప్పించారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థులకు ఉపాధి కల్పించండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎస్వీఏ ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీలత కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్వీఏ ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో గురువారం పరిసరాల్లోని ఎనిమిది డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ ఎస్వీఏ ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల తిరుపతి జిల్లాకు నోడల్ రీ సోర్స్ కేంద్రంగా ఎంపికక అయిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ కళాశాల పరిధిలోని ఎనిమిది డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమావేశం నిర్వహించి తగిన సూచనలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి కళాశాలలో జాబ్ మేళాలు నిర్వహించి డిగ్రీ ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆమె కోరారు. అదేవిధంగా ఈ ఏడాది నుంచి ప్రవేశ పెట్టిన సింగిల్ మేజరు విధానం ద్వారా విద్యార్థులకు తగిన శిక్షణ ఇచ్చి ఉత్తమ ఫలితాలు సాధించాలని శ్రీలత సూచించారు. ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. మురళి రచించిన 'మానవ వనరుల అభివృద్ధి- ఒక పరిశీలన' అనే పుస్తకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నోడల్ రీసోర్స్ సెంటరు కో-ఆర్డినేటరు డాక్టర్ కె.నరసింహ వర్మ, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష వ్యాధిగ్రస్తులకు శ్రీరామరక్ష :ఎంపిడివో

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : బడుగు బలహీన వర్గాల ఆరోగ్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో దీర్ఘకాలి వ్యాధిగ్రస్తులకు శ్రీరామరక్షగా నిలిచిందని ఎంపీడీవో డి నరసింహారావు పేర్కొన్నారు. మండలంలోని గోవిందప్ప నాయుడు కండ్రిగ సచివాలయ పరిధిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు ఆరణి విద్యానాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులు రోగాన్ని గుర్తించడానికి ప్రత్యేకమైన వైద్యుల పర్యవేక్షణలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు డాక్టర్ వైఎస్సార్ విలేజ్ కేంద్రాల పరిధిలో వైద్య శాఖ షెడ్యూల్ ప్రకారం వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం వైద్య శిబిరాలు ద్వారా ప్రజలు రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా స్పెషలిస్ట్ వైద్యుల సేవలను పొందుకోడం డాక్టర్లు సూచించిన మందులను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తోంది. మండలంలో ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ప్రజల ఆరోగ్య సమస్యలు, అవసరాలను గుర్తించి పరిష్కరించేలా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభించిన విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో 'ఆరోగ్య సురక్ష' ద్వారా అధ్వానంగా ఉన్న ప్రజారోగ్య వ్యవస్థకు జీవం పోశారు.మండలంలో అనేకమంది ప్రజలు కేవలం అనారోగ్యం, సరైన వైద్యం అందక, వైద్య ఖర్చులు భరించలేక పేదరికంలోకి వెళ్లిపోతున్నారు. అలాంటి సమయంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడం పేద ప్రజలకు ప్రస్తుతం జీవనశైలి మార్పులతో దీర్ఘకాలిక వ్యాధులు పెరుగుతున్నాయి. ఇలాంటి తరుణంలో జీవనాడిగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నల గోపాల్ రెడ్డి, మండల సచివాలయం కన్వీనర్ అందెన భాస్కర్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి దివాకర్, ఆరోగ్య వైద్య బృందం, పంచాయతీ కార్యదర్శి . శివ , రెండవ మండల విద్యాశాఖ అధికారికి రవీంద్రనాథ్ ,వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

విశాలాంధ్ర - గూడూరు : ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి తొలగించిన ఓట్లను చర్చే ప్రక్రియలో క్లస్టర్ ఇంచార్జిలు, పార్టీ అధ్యక్షులు యూనిట్ ఇన్చార్జులు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం గూడూరులోని టీడీపీ కార్యాలయంలో క్లస్టర్ ఇన్ చార్జ్ లు, యూనిట్ అధ్యక్షులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఇంటింటికి వెళ్లి వైసిపి పార్టీ దౌర్జన్యాన్ని ఎండగడుతూ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో గూడూరు ఆయన మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ తర్వాత నూతన ఓటర్ లిస్టు వస్తుందన్నారు. వాటిని తీసుకొని యూనిట్, క్లస్టర్, పార్టీ అధ్యక్షులు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఓటర్ లిస్టులో పేర్లు లేని వారిని గుర్తించి వారికి ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎన్నికలు ఏ సమయంలో అయినా రావచ్చని, పార్టీ శ్రేణులు అందరూ కష్టపడి పని చేసి ఎన్నికల్లో విజయం సాధించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు కిరణ్ కుమార్, మధుసూదన్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వరరాజు పాల్గొన్నారు.

చిగురుపాటి క్రియేషన్స్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర- వెంకటగిరి: వెంకటగిరిలో స్థానిక సినిమా హాల్లో కూడలిలో చిగురుపాటి క్రియేషన్స్ నూతన కార్యాలయ ని వైసీపీ జనసేన నాయకులు లకం నేను కోటేశ్వరరావు తోట కృష్ణయ్యలు ప్రారంభించారు ఇటీవల వెంకటగిరి పరిసర ప్రాంతాలలో నెల్లూరు నెరజాన సినిమా తీసి విజయవంతంగా ప్రదర్శించారు బడింది ఈ సినిమా దర్శకులు చిగురుపాటి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వెంకటగిరి పరిసర ప్రాంతాల్లో విచిత్రాన్ని తీసినప్పటికీ ఎంతో విజయవంతంగా ప్రదర్శింపబడిన చిత్రంగా నెల్లూరు నెరజాన విజయవంతంగా కొనసాగుతూ ఉన్నదని అదే ఉత్సాహంతో సలాం సైనిక అనే నూతన చిత్రాన్ని కొత్త నటీనటులతో త్వరలో నిర్మించబోతున్నట్లు తెలిపారు. ఈ చిత్రాన్ని కూడా ఉమ్మడి జిల్లాల ప్రజలు ఆదరించి విజయవంతం చేస్తారని వ్యక్తం చేశారు స్థానిక వైసీపీ నాయకుడు రకం నేను కోటేశ్వరావు మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గంలో పుట్టిన సుబ్రహ్మణ్యం విజయవంతంగా ఒక చిత్రాన్ని నిర్మించి ఇందులో వెంకటగిరి పట్టణ ప్రజలను భాగస్వామ్ చేసి చిత్రాన్ని విజయవంతం చేశారని అదే ఉత్సాహంతో మరొక చిత్రాన్ని నిర్మించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు జనసేన అధ్యక్షుడు తోట కృష్ణయ్య మాట్లాడుతూ మంచి కథాంశంతో కూడిన దేశభక్తితో కూడిన సలాం సైనిక చిత్రాన్ని ప్రజలు విజయవంతంగా ఆదరిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు కొత్త నటీనటులు పాల్గొన్నారు.

పేదలకు అండగా నిలుస్తున్న జగనన్న సంక్షేమ పథకాలు : ఎంపి రెడ్డెప్ప

చిన్న వాడైనా ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చారు: మంత్రి రోజా
ప్రజలకు పైసా ఖర్చు లేకుండా వైద్యం అందించడమే లక్ష్యం: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి : చిన్నవాడైనా పెద్ద మనస్సు తో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చుతూ అభివృద్ధి సంక్షేమానికి మన ముఖ్యమంత్రి బాటలు వేస్తున్నారని పర్యాటక శాఖ మంత్రి ఆర్ కె రోజా అన్నారు.గురువారం ఉదయం వడమాల పేట మండలం పూడి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొనగా చిత్తూరు ఎంపి రెడ్డెప్ప,కలెక్టర్ పాల్గొన్నారు. మంత్రి రోజా మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఉచిత వైద్య సేవలు అందించాలని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబాన్ని సదర్శించి 2 నుండి 3 వేల రూపాయలు విలువ చేసే వైద్యపరీక్షలు నిర్వహించి వైద్య చికిత్సలు అందిస్తున్నారని అన్నారు. ఆ చిత్తూరు పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలను మహిళలకు, పేదవారికి అర్హత గల వారికి అందిస్తూ ఆదుకుంటున్నారని అన్నారు. వైద్య పరంగా అనేరకాలుగా పేదలకు సదుపాయాలు తెచ్చారని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు అనారోగ్య విషయంలో చిన్నది , పెద్దది కావచ్చు ప్రతి కుటుంబము పరీక్షలు చేసుకుని మందులు పొందాలని, ఆరోగ్యమే లక్ష్యంగా ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారని అన్నారు. పూడి గ్రామంలో 997 కుటుంబాలకు గాను నేడు 552 టోకెన్లను జారీ చేసి వైద్య సేవలు ఉచితంగా అందించడానికి ప్రజలను తీసుకురావడం జరిగిందని అన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం చేయడానికి తమవంతుగా పాల్గొన్న అధికారులకు, వైద్యులకు, సిబ్బందికి ధన్యవాదాలు అన్నారు. అనంతరం కంటి అద్దాలు లబ్దిదారులకు స్వయంగా మంత్రి, ఎంపి, కలెక్టర్ అందించారు. ఈ క్యాంపులో డాక్టర్లు సుజిత, కిరణ్మయి, పావని, చక్రపాణి, అధికారులు పాల్గొన్నారు.

కుటుంబంలో ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవడానికే జగనన్న సురక్ష

విశాలాంధ్ర- సత్యవేడు:ప్రతి కుటుంబంలో ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవడానికె రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్టు సత్యవేడు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి చెప్పారు.గురువారం మదనంబేడు ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో గ్రామ సర్పంచ్ శివరంజని వెంకటేష్ అధ్యక్షతన,ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు జరిగింది.ఈ సందర్భంగా వైయస్ఆర్సీపీ మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యములో భాగంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్టు గుర్తు చేశారు.క్యాంపు తేదీకి 20 రోజులు ముందే గ్రామ వాలంటీర్లు,వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి కుటుంబంలోని సభ్యుల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుంటారన్నారు.దీంతోపాటు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరుగుతుందన్నారు. తద్వారా క్యాంపులో వ్యాధిగ్రస్తులకు వైద్యులు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి అందుకు తగ్గట్టు మందులను ఉచితంగా పంపిణీ చేస్తారన్నారు.ఇకపై ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇటువంటి వినూత్న కార్యక్రమాలు అమలు జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం ముందుకు వెళుస్నట్టు ఆయన స్పష్టం చేశారు.దీంతోపాటు నిరుపేద వర్గాలకి ఆర్థిక భరోసా కల్పించడానికి నగదు బదిలీ ద్వారా లబ్ధిదారులకు వారి బ్యాంక్ ఖాతాలో సొమ్ము జమ చేస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. దాసుకుప్పం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది సర్వే సందర్భంగా ప్రతి కుటుంబంలో సభ్యులందరికీ ఏడు రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. తదనంతరం దాసుకుప్పం వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో చిన్నపాండూరు వైద్యులు డాక్టర్ అనిత,తిరుపతి రుయా ఆస్పత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ ఆర్ ప్రవళిక,చిన్నపిల్లల నిపుణులు డాక్టర్ సి ప్రవళిక తదితర వైద్య బృందాలు రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.జగనన్న సురక్ష క్యాంపుకు 454 మంది రోగులు పాల్గొనగా ఇందులో పురుషులు 214 మహిళలు 240 మంది ఉన్నట్టు పంచాయతీ సెక్రటరీ మాధవి పేర్కొన్నారు.ఇందులో 62 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 41మందికి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి,వైద్యులు డాక్టర్ మురళీకృష్ణతో కలిసి కంటి అద్దాలు అందించడం జరిగింది.క్యాంపులోను రోగుల నమోదు కేంద్రం,బీపీ షుగర్ వంటి వాటికి వైద్య పరీక్షా కేంద్రం,మందులు పంపిణీ కేంద్రాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.వైద్యుల సూచనలు మేరకు జగనన్న బ్యాగులో మందులను ఉంచి రోగులకు పంపిణీ చేశారు.రోగులకు తాగునీటి వసతి కల్పించారు.కాగా ఉదయం 10 గంటలకు ప్రారంభమైన జగనన్న సురక్ష క్యాంపు సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది.అయితే మదనం బేడు జగనన్న సురక్ష క్యాంపుకు విశేష స్పందన లభించింది.జగనన్న సురక్ష క్యాంపు సాధారణ ఎన్నికలను తలపించింది.వైద్య చికిత్స కోసం క్యూ లైన్లో రోగులు బారులు తీరి నిలబడ్డారు.సురక్ష క్యాంపులో భాగంగా అంగన్వాడి కార్యకర్తలు పౌష్టిక ఆహారాన్ని ప్రదర్శనలో ఉంచారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సరోజినీ రాబర్ట్, వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీధర్ రెడ్డి, ఎంఈఓ రవి,ఫార్మాసిస్టు భార్గవి,అంగన్వాడి సూపర్వైజర్ చెంచులక్ష్మి, గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ భాను ప్రకాష్,డిజిటల్ అసిస్టెంట్ బాలాజీ,వెల్ఫేర్ అసిస్టెంట్ కిరణ్,అంగన్వాడి కార్యకర్తలు పలువురు, ఆరోగ్య సిబ్బంది,గ్రామవాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన కార్యక్రమాలు: వామపక్ష నేతల వెల్లడి

విశాలాంధ్ర - గూడూరు : పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని కోరుతూ మూడు రోజులపాటు పట్టణంలో నిరసన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు సీపీఐ, సీపీఎం నాయకులు ప్రకటించారు. గురువారం గూడూరు సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీల ప్రతినిధులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు, ట్రూ అప్ చార్జీలు,సర్వీస్ చార్జ్ అంటూ రకరకాల పేర్లతో సామాన్య ప్రజలను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గూడూరు పట్టణంలో ఈ నెల 13, 14 తేదీలలో పెంచిన విద్యుత్ ధరలను తగ్గించాలని కోరుతూ నిరసన కార్యక్రమాలు ననిర్వహిస్తామన్నారు. 15వ తేదీన ప్రజా బ్యాలెట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి జీ. శశికుమార్, పట్టణ కార్యదర్శి షేక్. కాలేషా, సీపీఎం సెంటర్ శాఖ కార్యదర్శి జోగి శివ కుమార్, సీఐటీయూ పట్టణాధ్యక్షులు బీవీ. రమణయ్య, కార్యదర్శి ఎన్. సురేష్, టీవీ. రామిరెడ్డి, బీ. చంద్రయ్య, బీ. గోపీనాథ్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య, పుట్టా శంకరయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణమున్నంతవరకూ సీఎంకు రుణపడి ఉంటా:మేరిగ

విశాలాంధ్ర - గూడూరు : పార్టీని నమ్ముకుని అంకితభావంతో పనిచేసిన వారికి తగిన గుర్తింపు, గౌరవం కలిగించే మహోన్నత వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని శాసనమండలి విప్, ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్ అన్నారు. శాసనమండలి విప్ గా ఎన్నికైన అనంతరం గూడూరు పట్టణానికి వచ్చిన మేరీగ మురళీధరకు వైసిపి శ్రేణులు ఘన స్వాగతం పలికి గూడూరు పట్టణంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని మహనీయుల విగ్రహాలకు మురళీధర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గూడూరు పట్టణంలో పలుమార్గాల మీదుగా వైసీపీ నాయకులు ర్యాలీ నిర్వహించిన అనంతరం సంయుక్త నగర్ లో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన వైసీపీ నాయకులు శాసనమండలి విప్ ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను వైసిపి పార్టీలో చేరిన నాటి నుండి అంకితభావంతో పార్టీ కోసం పని చేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ కోసం పనిచేస్తున్న వారిని గుర్తించి వారికి అవకాశాలు, గౌరవం కల్పించాలని ఆ క్రమంలో తనకు ఎమ్మెల్సీ పదవితో పాటు శాసనమండలి విప్ గా నియమించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. ప్రాణమున్నంత వరకు తన కుటుంబమంతా సీఎం జగన్ మోహన్ రెడ్డికి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుతూదాం
ప్రజా సంక్షేమానికి ఉద్యమిస్తాం

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : మతతత్వ శక్తుల నుండి రాజ్యాంగాన్ని కాపాడుతూ, ప్రజా సంక్షేమం కోసం ఉద్యమిస్తామని విడుదల చిరుతయగల్ కచ్చి (విసికే) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ జే విద్యాసాగర్ తెలిపారు. వికేసి పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని బుధవారం తిరుపతిలో నిర్వహించారు. స్థానిక డాక్టర్ బాబు జగజీవన్ రామ్ భవన్ లో జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడంలో వైసీపీ టీడీపీలు రెండు విఫలమ య్యాయి అన్నారు. విభజన ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా, ప్రత్యేక ప్యాకేజీ, ఇతర సాధించడంలో పూర్తిగా వైఫల్యం చెంది కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి మోకరిల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని ఇండియా కూటమిలో తాము భాగస్వాములమని, కోటమి నిర్ణయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల పోటీ చేస్తామన్నారు. రాష్ట్రంలో పరిస్థితులపై చర్చించి, భవిష్యత్తులో తన పార్టీ చేపట్టబోయే పోరాటాల గురించి ప్రణాళికలు రూపొందించేందుకు సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఇన్చార్జి బాలా సింగం, రాష్ట్ర ఇంచార్జి ఎన్. నీలవన్, రాష్ట్ర కార్యదర్శి రమేష్, జిల్లా అధ్యక్షుడు మురళి, రాష్ట్ర కమిటీ నాయకులు వివిధ జిల్లాలకు చెందిన అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

రెండు కేసుల్లో 25మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

విశాలాంధ్ర -తిరుపతి : కర్నూలు, అన్నమయ్య జిల్లాల్లో 21ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని, 25మంది స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి ఒక లారీ, రెండు ద్విచక్ర వాహనాలు, రంపాలు, గొడ్డళ్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు డీఎస్పీలు మురళీధర్, చెంచుబాబు ల అధ్వర్యంలో కడప, రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐలు నరేష్, ఆలీబాషా టీమ్ లు రాబడిన సమాచారం మేరకు కర్నూలు జిల్లా వైపు కూంబింగ్ చేపట్టారు. చాగలమర్రి దగ్గర ఇరమడక వైపు వస్తున్న లారీని తనిఖీ చేయగా, అందులో 20మంది స్మగ్లర్లు కనిపించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా వీరు సిరసెల్ల రిజర్వు ఫారెస్టు నందు డంప్ చేసిన 11ఎర్రచందనం దుంగలను, లారీని స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు అధికారులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా, వారిలో ముగ్గురిని పట్టుకున్నారు. వారి వద్ద 10ఎర్రచందనం దుంగలను, మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వారిని రైల్వే కోడూరు మండలానికి చెందిన కనపర్తి చంద్రశేఖర్ (31), కనపర్తి హరిబాబు (35), తిరుపతి కొర్లగుంటకు చెందిన దగ్గుపాటి ప్రవీణ్ కుమార్ (35)లను అరెస్టు చేశారు. ఈ రెండు కేసులను సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ రఫీ లు తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో కేసు నమదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రిలయన్స్ జువెల్స్ 'స్వర్ణ బంగా' కలెక్షన్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-తిరుపతి: భారతదేశంలోనే అత్యంత విశ్వసనీయమైన జువెలరీ బ్రాండ్లలో ఒకట్కెన రిలయన్స్ జువెల్స్ బెంగాలీల కావ్యాత్మక సౌందర్యం, కళా సంపదల స్ఫూర్తితో ఒక దేదీప్యమానమైన జువెలరీ కలెక్షన్ 'స్వర్ణ బంగా'ను ఆవిష్కరిస్తోంది. ప్రాంతీయ టెర్రకోట ఆలయాల సూక్ష్మత్వాన్ని, శాంతి నికేతన్ నిర్మలత్వాన్ని, దుర్గా పూజ బెత్సుకలతో పొందుపరచబడిన ఈ కలెక్షన్, రిలయన్స్ జువెల్స్ ఆవిష్కరించిన థీమ్యాటిక్ జువెలరీ కలెక్షన్స్ శ్రేణిలో 8వది. ఎంతోమంది అద్భుతమైన తారల సమక్షంలో, స్వర్ణ బంగాను బాలీవుడ్ తార కరిష్మా కపూర్ ఆవిష్కరించారు. అంతేగాకుండా, అందరి దృష్టిని ఆకర్షించేలా ర్యాంప్ వాక్ చేశారు. రిలయన్స్ జువెల్స్ సిఇఓ సునీల్ నాయక్ మాట్లాడుతూ, తమ ఆభరణాల శ్రేణిలోని ఈ 8వ కలెక్షన్ మన జాతీయ సుసంపన్నమైన సంస్కృతి సాంప్రదాయాలతో కూడిన సంబరాలను జరిపేమా నిబద్ధతకు ఒక తార్కాణమని అన్నారు.

15 న జీ తెలుగులో బ్రో ది అవతార్ ప్రసారం

విశాలాంధ్ర -తిరుపతి : పవర్ స్టార్ పవన్ కల్యాణ్, సాయి ధరమ్ తేజ్ కలిసి నటించిన సూపర్ హిట్ సినిమా 'బ్రో- ది అవతార్' ను అక్టోబర్ 15, ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానందుని జీ తెలుగు ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. ఈ సందర్భంగా జీ తెలుగు హైదరాబాద్ లోని నక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజా వద్ద అక్టోబర్ 10, మంగళవారం సాయంత్రం అభిమానులు, మీడియా సమక్షంలో యాభై నాలుగు అడుగుల పవన్ కల్యాణ్ భారీ కటౌట్ ఆవిష్కరించిందన్నారు.కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్గా థియేటర్లలో విడుదలైన బ్రో ప్రేక్షకులను మెప్పించి సూపర్ హిట్స్ టాక్ అందుకుందని, ఈ సినిమాని ప్రముఖ దర్శకుడు సముద్రఖని రూపొందించారన్నారు. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టిన ఈ సినిమా బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైందన్నారు.ఈ సినిమాలో పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ లతో పాటు ప్రియా ప్రకాశ్ వారియర్, కేతిక శర్మ, బ్రహ్మానందం, రాజా చెంబోల్, రోహిణి మొల్లెటి, తనికెళ్ల భరణి కీలక పాత్రలు పోషించారని చెప్పారు.

అప్పలాయగుంటలో ముగిసిన పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: టీటీడీకి అనుబంధంగా నిర్వహించే అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన పవిత్రోత్సవాలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి తోమాలసేవ, అర్చన చేపట్టారు. ఆ తరువాత యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం తిరువీధి ఉత్సవం జరిగింది. సాయంత్రం 6 గంటల నుంచి జరిగిన పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో రమేష్, సూపరింటెండెంట్ శ్రీవాణి, కంకణబట్టర్ తిప్పయాచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ క్రాంతి పదంలో విజిలెన్స్ కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర- సత్యవేడు:వైయస్సార్ క్రాంతి పదం ఆధ్వర్యంలో నడుస్తున్న స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీలను పరిశీలించడానికి త్వరలోనే మండల స్థాయి విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు సత్యవేడు వైఎస్ఆర్ క్రాంతి పదం ఏపిఎం స్వర్ణలత చెప్పారు.గురువారం స్థానిక వైఎస్ఆర్ క్రాంతి పథకం కార్యాలయంలో ఏపిఎం స్వర్ణలత అధ్యక్షతన గ్రామ అధికార పునరుద్ధరణ కార్యక్రమంపై సంఘ మిత్రులకు,గ్రామ సమైక్య అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఏపీఎం స్వర్ణలత మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీల్లో చోటు చేసుకునే అవకతవకలపై మండల స్థాయి విజిలెన్స్ కమిటీ విచారణ జరుపుతుందన్నారు.ప్రధానంగా కమిటీలో వైయస్సార్ క్రాంతి పదం ఏపిఎం చైర్మన్గా ఉండటంతో పాటు సంబంధిత డీఎంజీ, గ్రామ సమైక్య అధ్యక్షులు,మరో ఇద్దరు పనిచేసే వ్యక్తులు ఉంటారన్నారు.ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలు తీసుకునే బ్యాంకు లింకేజీ,శ్రీనిధి,గ్రామ సంఘం రుణాలు చెల్లింపుకు సంబంధించి చోటుచేసుకునే అవకతవకలపై క్షేత్రస్థాయిలో కమిటీ పరిశీలించి నివేదికను జిల్లా డిఆర్డిఏకు పంపడం జరుగుతుంది అన్నారు.అలాగే సత్యవేడు,ఇరుగుళం పరిధిలోనే స్వయం సహాయక సంఘాల సభ్యులు ఇకపై నగదు రహిత ఆర్థిక లావాదేవీలను నిర్వహించాలన్నారు.బ్యాంకు లింకేజీ రుణాలు గాక ఇతర రుణాలు చెల్లింపులో నగదు రహిత విధానాన్ని పాటించాలన్నారు.గ్రామ అధికార పునరుద్ధరణ కార్యక్రమానికి సంబంధించి ప్రధానంగా నాలుగు రకాల ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు.ఇందులో బాగాగానే హక్కుల ప్రణాళిక,జీవనోపాధి ప్రణాళిక,వనరుల అభివృద్ధి ప్రణాళిక, సామాజిక అభివృద్ధి వంటి తదితర ప్రణాళికలను పక్కాగా తయారు చేసుకోవాల్సిన బాధ్యత సంఘమిత్రలపై ఉందన్నారు.ఈ ప్రణాళికలను గ్రామసభల ద్వారా ఆమోదింప చేసుకోవాలన్నారు.జీవనోపాధి ప్రణాళికకు సంబంధించి వ్యవసాయం,పశుసంవర్ధక,ఉద్యానవనం తదితర వాటిపై దృష్టి సారించాలన్నారు.వచ్చే నెలలోనే గ్రామ సభలలో ప్రణాళికలను ఆమోదింప చేసుకుంటే తదుపరి కార్యాచరణ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ క్రాంతి పదం కోఆర్డినేటర్ పయని,అకౌంటెంట్ నందిని మండల సమైక్య అధ్యక్షురాలు మేఘల,కార్యదర్శి శకుంతల,పలువురు సంఘమిత్రలు,గ్రామ సమైక్య అధ్యక్షులు పాల్గొన్నారు.

అనాథ వృద్ధురాలికి మెగా బ్రదర్స్ దహన సంస్కారాలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ఓం శ్రీ సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతూ మృతి చెందిన వృద్ధురాలు లక్ష్మమ్మ దహన సంస్కారాలను గురువారం మెగా బ్రదర్స్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మమ్మ వృద్ధాప్యంతో మృతి చెందారని వృద్ధాశ్రమం నిర్వాహకులు కళ్యాణి కోరడంతో ఆమెకు అంత్యక్రియలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, మెగా బ్రదర్స్ సభ్యులు పాల్గొన్నారు.

సబ్‌ఎడిటర్ కావలెను

విశాలాంధ్ర జాతీయ దినపత్రిక తిరుపతి ఎడిషన్ కార్యాలయంలో పనిచేయుటకు సబ్‌ఎడిటర్ కావలెను. ఇతర పత్రికల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులు

సంప్రదించవలసిన చిరునామా

ఎడిషన్ మేనేజర్
విశాలాంధ్ర దినపత్రిక
9-91/5, దామినేడు, ఇందిరమ్మ గృహాలు ఎదురుగా, తిరుపతి రూరల్.
సెల్: 94909 52129

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

నియోజవర్గ అభివృద్ధిపై ఉప ముఖ్యమంత్రి సమీక్ష

విశాలాంధ్ర -చిత్తూరు: గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులు గురించి గురువారం కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ తో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. నారాయణ స్వామి సమీక్షించారు. నియోజక వర్గ వ్యాప్తంగా వివిధ అంశాలపై చర్చించారు. పలు అభివృద్ధి పనులపై సమీక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ పురం జడ్పీటిసి రమణ ప్రసాద్ రెడ్డి,మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిన్నబ్బ రెడ్డి,మాజీ జడ్పీటిసి బీరేంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు.

యర్రాతివారి పల్లె సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష

విశాలాంధ్ర- సదుం : సదుం మండలం యర్రాతివారి పల్లె సచివాలయం పరిధిలో ఇవాళ జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు 12.10.2023 తేది,గురువారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని తంబళ్లపల్లి శాసన సభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ప్రారంభించారు.సదుం మండల వైద్య అధికారి డాక్టర్ గిరీషా ఇచ్చిన సమాచారం మేరకు 625 మందికి వివిధ రకాల వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో సదుం ఎంపిడిఓ వరప్రసాద్,స్పెషల్ ఆఫీసర్ దామోదర, పంచాయతీ సెక్రటరీ నాగరాజా , సర్పంచ్లు కళావతి మనోహర్ రెడ్డి, ఎల్లప్ప,ఎంపీటీసి శ్రీలత ధన శేఖర్ రెడ్డి , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీ గిరీషా,డాక్టర్ చరణ్, డాక్టర్ సుచిత , స్పెషలిస్ట్ డాక్టర్స్ మధు మోహన్ (ఆర్థో), డాక్టర్ నీరజ (ఈ ఎన్ టీ), ఆప్తమాలజిస్ట్ పెంచలయ్య, హెల్త్ సూపెర్వైజర్ నీలకంఠ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రషీద్,వైసీపీ నాయకులు ధనశేఖర్ రెడ్డి,దేవేంద్ర రెడ్డి, గిరి రెడ్డి, వైస్ సర్పంచ్ రామచంద్రయ్య,, సదుం మండల వైద్య సిబ్బంది, వాలంటీర్స్, సచివాలయ కన్వీనర్స్ గృహ సారథులు, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్‌ని ఏర్పాటు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - బంగారుపాళ్యం : రాష్ట్రాన్ని ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ గా మార్చడమే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం అని మండల కన్వీనర్ రామచంద్రా రెడ్డి అన్నారు. గురువారం మండలం లోని మహాసముద్రం గ్రామం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం వచ్చాక ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొని వచ్చారన్నారు.ఇందులో భాగంగానే నేడు మనందరి ఆరోగ్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం తీసుకువచ్చారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజానీకం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, ఎంపీడీఓ హరిప్రసాద్ రెడ్డి, వైద్యాధికారి లోహిత్, సర్పంచ్ శరత్ రెడ్డి, నాయకులు దొరస్వామి, కిషోర్ కుమార్ రెడ్డి, సచివాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే జగనన్న ధ్యేయం:బాబు రెడ్డి

విశాలాంధ్ర - రామకుప్పం : ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న దే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ధ్యేయమని మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి పేర్కొన్నారు గురువారం మండల పరిధిలోని విజలాపురం పంచాయతీ కెంచనబల్ల గ్రామంలో విజలాపురం ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి అల్తాఫ్ హుస్సేన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమంలో రోగులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు కార్యక్రమం లో సుమారు 250 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని వైద్యాధికారి అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు కార్యక్రమం లో మండల ఎంపీపీ సుబ్రహ్మణ్యం, మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా, మరియు మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణ, తహసీల్దార్ మురళి, వైద్యాధికారిణి సాదియా, పీఈఎస్ ఆసుపత్రి వైద్యులు, మరియు ప్రాధమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీ బహిరంగ సభ

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని 19 పంచాయతీల్లో జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించినట్లు ఎంపీడీవో ఉపాధి ఏపీవో తెలిపారు సంవత్సరం పాటు జరిగిన పనులపై అవకతవకలు సమైక్య సమావేశం పనులు చేయకన్నా బిల్లులు చేసి ఉన్న చేసిన పనులకు బిల్లులు రాకపోయినా రైతులు నిర్భయంగా ఈ సదస్సు నందు అధికారులకు తెలియజేయాలని తెలిపారు ఈ బహిరంగ సభకు జడ్పీటిసి దామోదర్ రాజు ఎంపీపీ గాజులు రామ్మూర్తి ఎంపీడీవో ఉపాధి హామీ సిబ్బంది పాల్గొంటారు.

మంత్రి పెద్దిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్న టిడ్కో ఇండ్లు

విశాలాంధ్ర - పుంగనూరు:- రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మాణం అయినా టిడుకో జగనన్న ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శు క్రవారం రోజున శ్రీకారం చుట్టడంతో అందులో భాగంగా పుంగునూరు మండలంలోని గూడూరుపల్లి సమీపాన హౌసింగ్ లేఔట్ లో నిర్మితమైన టిడుకో జగనన్న ఇళ్లను శుక్రవారం రోజున రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభం చేయనుండడంతో గురువారం రోజున జిల్లా పరిషత్ సీఈవో ప్రభాకర్ రెడ్డి మంత్రి వ్యక్తిగత కార్యదర్శి చంద్రహాస్ మున్సిపల్ చైర్మన్ హలీం భాష మండల ఎంపిపి భాస్కర్ రెడ్డి వారు అందరూ కలిసి రేపటి ప్రారంభోత్సవ వేడుక కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈవో ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇల్లు లేని నిరుపేదలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని అంగుళాలతో ప్రజలు కావాల్సిన మౌలిక వసతులు అన్ని కల్పించి గృహప్రవేశాలు చేయించడం జరుగుతుందన్నారు లబ్ధిదారులందరూ శుక్రవారం రోజున గృహ ప్రవేశ కార్యక్రమాలకు సిద్ధంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి ఎంపీడీవో నారాయణ తాసిల్దార్ సీతారామ మున్సిపల్ అధికారులు హౌసింగ్ అధికారులు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపంజాణిలో విజయవంతంగా ఇంటింటికి టీడీపీ కార్యక్రమం

విశాలాంధ్ర- పలమనేరు : గత రెండు రోజులుగా పెద్ద పంజాణి మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం గురువారం విజయవంతంగా సాగింది. మండలంలోని అప్పినపల్లి, పెద్ద వెలగటూరు పంచాయతీల పరిధిలోని కుంబార్లపల్లి, షికారి పాలెం, దయ్యాలగడ్డ, అప్పినపల్లి, చిన్నపరెడ్డిపల్లి, దొమ్మరిండ్లు, పెద్దవెలగుటూరు, సంపల్లి, చిన్న వెలగటూరు, ఓబులాపురంగ్రామాలలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీమంత్రి అమర్నాథ్ రెడ్డి తెలుగుదేశం పార్టీ భవిష్యత్తులో చేపట్టబోయే పథకాలను గతంలో చేపట్టిన అభివృద్ధిని తెలియజేయడంతో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ పర్యటన సాగించారు. ఈ సందర్భంగా గ్రామ గ్రామాన ఆయనకు ప్రజలు ఘన స్వాగతం తెలియజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమాలలో జనసైనికులు సైతం పాల్గొని మాజీ మంత్రి వెంట నడిచారు.ఇలా ఉండగా అప్పినపల్లికి చెందిన వైకాపా నేతలు జి. నగేష్ రెడ్డి, పి. సుబ్రహ్మణ్యం, కే. లోకనాథం తదితరులు మాజీ మంత్రి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలను వేసి సాధారంగా ఆహ్వానించారు. ఇలా ఉండగా ఈ కార్యక్రమానికి పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి హాజరై మాజీ మంత్రితో పాటు కరపత్రాలను పంపిణీ చేసి వైకాపా ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అరాచకాలను ఆయన ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు,నియోజకవర్గ ముఖ్య నేతలతో పాటు పార్టీ అనుబంధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జగనన్న పాల వెల్లువ రెండవ విడత సర్వే : కలెక్టర్

విశాలాంధ్ర- చిత్తూరు: జిల్లాలో రెండవ విడత జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13న 11 మండలాలలో గల 107 ఆర్ బి కే ల పరిధిలో సర్వే చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ తెలిపారు. గురువారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో జగనన్న పాల వెల్లువలో భాగంగా రెండవ విడత పాల సేకరణ ప్రారంభంపై కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు తో కలసి సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో పశు సంవర్ధక శాఖ డిడి ప్రభాకర్, జిల్లా డెయిరీ డెవలప్మెంట్ ఆఫీసర్ రవిచంద్రన్, డిసిఓ బ్రహ్మానంద రెడ్డి,అమూల్ ప్రతినిధి నవీన్, ఎంపిడిఓలు, పాల్గొన్నారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న పాల వెల్లువ కార్యక్రమ మొదటి విడతలో పైలట్ ప్రాజెక్టు క్రింద వి. కోట, శాంతిపురం, రామ కుప్పం మండలాలలోని 101 గ్రామాలలో ప్రారంభం కావడం జరిగిందని, రెండవ విడత పాలసేకరణకు తవణంపల్లి, ఐరాల, బంగారుపాలెం, బైరెడ్డిపల్లి, పలమనేరు, పూతలపట్టు, కార్వేటినగరం, నగరి, నింద్ర మండలాలలో ఈ నెల 13 నుండి సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సర్వే అనంతరం నవంబర్ 4వ వారం నుండి పాల సేకరణ ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పాల ఉత్పత్తి పుష్కలంగా ఉన్న గ్రామాలలో మెంటర్లు, రూట్ ఇంచార్జ్ లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ల ద్వారా ఏఎంసియులను గుర్తించి, భవనాలను సిద్ధం గా ఉంచుకోవాలని ఎంపిడిఓలకు సూచించారు. ఏఎంసియు లలో అవసరమైన సాఫ్ట్ వేర్ లను సిద్ధం చేసుకుని పాడి రైతుల వివరాలను నమోదు చేయాలన్నారు. గ్రామ స్థాయిలో సిబ్బందితో సెక్రటరీ, అసిస్టెంట్ సెక్రెటరీ లకు శిక్షణ ఇచ్చి ఏ ఎం సి యు ల పని తీరుని పర్యవేక్షించాలని ద్వామా పిడి గంగా భవానీని ఆదేశించారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వ భరోసా: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర -చిత్తూరు : వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసా ఇస్తోందని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. గురువారం నగరపాలక సంస్థ పరిధిలో గిరింపేట నగరపాలక ఉన్నత పాఠశాల ఆవరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, మేయర్ ఎస్ అముద పరిశీలించారు. ఈ సందర్భంగా వారు వైద్య శిబిరంలోని అన్ని కౌంటర్లను పరిశీలించి రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఐసీడీఎస్, స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన స్టాల్స్ లను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మేయర్ మాట్లాడుతూ కుటుంబంలో ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇంటింటికి వైద్యాన్ని తీసుకొచ్చారని, ఇంటి వద్దకే వచ్చి వైద్య పరీక్షలు చేస్తుండడం పేదలకు మేలు జరుగుతుందన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. వైద్య శిబిరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్వో డా. లోకేష్, సీఎంఎం గోపి, స్థానిక కార్పొరేటర్లు, వార్డు కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష- ప్రజల ఆరోగ్యానికి రక్ష

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:- జగనన్న ఆరోగ్య జగనన్న ఆరోగ్య సురక్ష సురక్ష ప్రజల ఆరోగ్యానికి రక్ష అని జెడ్పిటిసి మురళీధర్, ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం మతు కువారిపల్లెలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి పి. మురళీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇంటింటికి వైద్యాన్ని తీసుకొచ్చారని , ఇంటి వద్దకే ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నాడు ఎంతో సంతోషకరమన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ద్వారా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. వైద్య శిబిరాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. అనంతరం ఐసిడిఎస్ ద్వారా ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన స్టాల్స్ ను సందర్శించారు. అలాగే గ్రామంలోని ప్రతి ఒక్కరికి వైద్య అధికారులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి వ్యాధులపై అవగాహన కల్పించారు. జడ్పిటిసి, ఎంపీపీ చేతుల మీదుగా వృద్ధులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాశీ ప్రసాద్ ,ఎంపీటీసీ ఉషారాణి, చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు హేమ సుందర్ రెడ్డి, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు నాదముని రెడ్డి, సచివాలయాల కన్వీనర్ మురవత్ భాషా, ఎంపీడీవో రాజశేఖర్ బాబు, ఎంఈఓ లు సిద్ధరామయ్య,పోకల తాతయ్య,వైసిపి నాయకులు గోవింద రెడ్డి, సంపంగుల వెంకటరమణ, సుధాకర్ రెడ్డి, రమేష్ రెడ్డి, వైద్య అధికారిణిలు జానకిరావు, షమామ రెహమాన్, వినాయకం, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు విజయలక్ష్మి, రమాదేవి, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును విడుదల చేయాలని పూజలు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల అయి ప్రజాక్షేత్రంలో కి రావాలని తెలుగు తమ్ముళ్లు పూజలు నిర్వహించారు.గురువారం ఉదయం మండలంలోని టికేయం పురం లో ఉన్న సాయిబాబా ఆలయంలో అర్చనలు చేసి కొబ్బరికాయ లు కొట్టారు.ఈసందర్భంగా మండల అధ్యక్షుడు లోకనాథ రెడ్డి మాట్లాడుతూ... రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 2024 లో చంద్రబాబు తిరిగి మరలా ముఖ్యమంత్రి కావాలని టి.కే.ఎం పురం సాయిబాబా మందిరం లో పూజలు ,భజన కార్యక్రమాలు చేశామన్నారు.అనంతరం ఆలయం బయట ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ఎన్ మునిచంద్రా రెడ్డి,నియోజకవర్గ యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చందు,క్లస్టర్ ఇంచార్జి కోనేరు చెంగల రాయ రెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.రమణా రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ కుమార్, జిల్లా క్రిస్టియన్ సెల్ కార్యదర్శి రజని,మోహన్ యాదవ్, మునిరాజా రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటాద్రి నాయుడు,యుగుందర్,మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

కొల్లాగుంట అన్నింటిలోనూ మొదటి స్థానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : ఆర్ వి టి నగరం మండలంలోని కొల్లాగుంట గ్రామంలో ఏ పని ప్రారంభించిన మొదటి స్థానంలో ఉంటుందని డిప్యూటీ సీఎం కుమార్తె కృపా లక్ష్మి ఎంపీపీ లతా బాలాజీ అన్నారు. గురువారం కొలగుంట లో జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి అపూర్వ స్పందన లభించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం నిరుపేదలకు ఓ వరమని పేర్కొన్నారు. ప్రతి ఇంట్లోనే వ్యాధులున్నవారు వైద్యాధికారుల వద్దకు వెళితే 55 రకాల వ్యాధులకు 105 రకాల మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి వాలంటీర్లు ఆశ వర్కర్లు ప్రతి ఇంట్లో రోగుల ను గుర్తించి ఈ క్యాంపులకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. రోగులలో ఎవరికైనా ఆపరేషన్ చేయాలన్న వారికి పెద్ద ఆసుపత్రికి రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. అలాగే కంటి చూపు తగ్గిన వాళ్ళకి కంటి అద్దాలను పంపిణీ చేశారు. డిప్యూటీ సీఎం కుమార్తె కృపా లక్ష్మికి పాఠశాల విద్యార్థులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారుఅనంతరం కేక్ కట్ చేసి పలువురికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు దివ్య గాంధీ, ధనంజయ వర్మ, ధన శేఖర్ వర్మ, జెసిఎస్ మండల కన్వీనర్ పురంధర్, వైద్యాధికారులు డాక్టర్ గోపీనాథ్, డాక్టర్ శృతి, డాక్టర్ హేమశ్రీ, డాక్టర్ భువనేశ్వరి, వైసిపి నాయకులు ఎంపీటీసీ శ్రీనివాసులు రెడ్డి,, దాము, శేషాద్రి, మునికృష్ణ, రత్నం మేస్త్రి, సుబ్రహ్మణ్యం, చందు రాజు, కృష్ణ యాదవ్, ఈవో మనీ, కార్యదర్శి లోకేష్ వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు సచివాలయం సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి వంటలు భేష్

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండలంలోని కొల్లగుంట గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తల చేపట్టిన పిండివంటలు భేష్ గా ఉందని డిప్యూటీ సీఎం కుమార్తె కృపా లక్ష్మి ఎంపీపీ లతా బాలాజీ అన్నారు. గురువారం అంగన్వాడి స్టాలని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలను ఆర్ వల్లెమ్మ, ఈజీ జ్ఞాన సుందరి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ధనంజయవర్మ దివ్య గాంధీ, ధన శేఖర్ వర్మ, మండల కో ఆప్షన్ నెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు రెడ్డి, మాజీ సర్పంచ్ మునికృష్ణ, రత్నం మేస్త్రి, ఆర్ సుబ్రహ్మణ్యం, జె సి ఎస్ మండల కన్వీనర్ పురంధర్, శేషాద్రి, సూపర్వైజర్లు షామిని, ఇందిరా, అంగనవాడి ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ సహకారంతో అభివృద్ధి వేగిరం

- తిరుపతి డెప్యూటీ మేయర్ భూమన అభినయ్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతిలో అభివృద్ధిని టీటీడీ సహకారంతో మరింత వేగవంతం చేస్తామని నగరపాలక డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి అన్నారు. 11 ప్రధాన రోడ్ల నిర్వహణ బాధ్యతను రెండేళ్ల తరవాత తిరిగి టీటీడీకి అప్పగించడం జరిగిందని అభినయ్ పేర్కొన్నారు. తిరుపతి కార్పొరేషన్ పరిధిలోని 19, 20 డివిజనులకు సంబంధించి వైకుంఠపురం అర్చ్ నుంచి ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ వరకు ఉన్న రోడ్ల స్థితిగతులను కార్పొరేషన్ అధికారులు, టిటిడి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఇందులో స్థానిక కార్పొరేటర్, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు. అలాగే హీరోహోండా షోరూం నుంచి పోస్టల్ కాలనీ, ప్రగతి నగర్, పద్మావతి పురం మీదుగా నూతనంగా నిర్మిస్తున్న మాస్టర్ ప్లాన్ తారు రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి పటిష్ట నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. డ్రైనేజీ, సెంటర్ లైటింగ్ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కోరారు. ఇందులో 3వ వార్డు అధ్యక్షులు వెంకటేశ్వర్లు, తుడ వెంకటరెడ్డి, 42వ వార్డు కార్పొరేటర్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్ ఆసుపత్రికి ఐదు హైడ్రాలిక్ స్ట్రెచ్చర్స్ విరాళం

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) అసుపత్రికి హైదరాబాద్ కు చెందిన దంజా హెల్త్ కేర్ ప్రై.లి.కంపెనీవారు 5,72,300/- విలువ గల ఐదు హైడ్రాలిక్ స్ట్రెచ్చర్ల ను విరాళంగా ఇవ్వడమైనది. ఈ స్ట్రెచ్చార్ ను ఈ రోజు 12.10.2023 వ తేది గురువారం టిటిడి కార్యనిర్వహణాధికారి ఎ.వి.ధర్మారెడ్డి చేతుల మీదుగా స్విమ్స్ స్టోర్స్ వారికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జె.ఇ.ఓ.సదా భార్గవి ఐ.ఏ.ఎస్. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి. కుమార్ పాల్గొన్నారని స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేశారు.స్విమ్స్ సిబ్బందికి ఫేస్ రికగ్నిషన్ ను ప్రారంభించిన టిటిడి.ఈ ఓ ఎ.వి.ధర్మారెడ్డి టిటిడి నందు అమలు పరుస్తున్న ఉద్యోగుల హాజరు విధానాన్ని స్విమ్స్ లోనూ అమలు పరచే విధంగా చర్యలు తీసుకొని మొదటి విడతగా ఈ రోజు 19 పరికరాలతో ఫేస్ రెకగ్నిషన్ విధానాన్ని ప్రారంభించారు. నవంబర్ నుండి ఈ విధానాన్ని పూర్తిగా అమలులోకి తెచ్చే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. స్విమ్స్ డాక్టర్స్ సౌకర్యార్థం కంప్యూటర్ ఆన్ వీల్స్ అదే విధంగా స్విమ్స్ నందు వివిధ విభాగాలలో ఇన్ పేషంట్స్ గా చికిత్స పొందుతున్న వారి సౌకర్యర్థం వారి ఆరోగ్య స్థితిగతులను, వివరాలను ఆన్‌లైన్‌లో త్వరితగతిన పొందుపరచదానికి అనుగుణంగా కంప్యూటర్ ఆన్ వీల్స్ సిస్టమ్ ను అందుబాటులోకి తీసుకొని రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్విమ్స్ బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ స్పెషల్ ఆఫీసర్ డా౹౹ఎం. జయచంద్రారెడ్డి, ఆర్.ఎం.ఓ. డా.కోటిరెడ్డి గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగాధిపతి డా.వెంకటరామిరెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ ఎం. సురేష్, డిప్యూటీ డైరెక్టర్ నర్సింగ్ ప్రభావతి, ఎ.డి.సతీష్, టిటిడి, బి.ఎం.ఐటి, సందీప్ రెడ్డి. ఐ.టి.ప్రణయ తేజ, కంప్యూటర్ అసిస్టెంట్ ప్రసాద్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

గుడిపల్లిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం:కలెక్టర్

విశాలాంధ్ర-చిత్తూరు: ప్రజా సమస్యల పరిష్కారానికి మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమ నిర్వహణ లో భాగంగా శుక్రవారం గుడుపల్లి మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఉ.10.30 గం.ల నుండి మ.1 గం.వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, మండల, గ్రామ స్థాయి అధికారులు మరియు ప్రజా ప్రతి నిధులు వరకు సంబంధితమండలంలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్య క్రమం లో భాగ స్వాములు కావాలని తెలిపారు.

ఘనంగా కృపాలక్ష్మి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తె రాష్ట్ర మహిళా నాయకురాలు కృపాలక్ష్మి జన్మదిన వేడుకలను గురువారం ఎంపీపీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా శ్రీషిరిడీ సాయి నాధుని ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. అనంతరం అర్చకులు వేద మంత్రాలతో కృపాలక్ష్మి, అనిల్ దంప తులకు ఆశీర్వచనలు అందించారు. అదే విధంగా ఆలయంలో అన్న దానం చేపట్టారు. కొల్లా గుంట గ్రామంలో కూడా కృపాలక్ష్మి జన్మ దిన వేడుకలను పురస్కరించుకుని కేక్‌కట్‌చేసి ఘనంగా జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి, మాజీ మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ, శేషాద్రి, దాము, ఆనందరెడ్డి, మురగయ్య, ఎంపీ టీసీ శ్రీనివాసులురెడ్డి, దేశమ్మ, పవన్‌పలువురు నాయకులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

మున్సిపల్ చైర్మన్ హలీం భాష

విశాలాంధ్ర-పుంగనూరు: మున్సిపల్ కార్యాలయం నందు చైర్మన్ అలీమ్ భాష గురువారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రోజున రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన పట్టణంలో గలదని పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పేద గృహాలు ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పర్యటనను పార్టీ నాయకులు కో ఆప్షన్ సభ్యులు కౌన్సిలర్లు కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరడం జరిగింది.

దృష్టి దినోత్సవంపై అవగాహన

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లె : బైరెడ్డిపల్లె వైద్యాధికారి ఆధ్వర్యంలో ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా బైరెడ్డిపల్లి హైస్కూల్ నందు సావిత్రి హెల్త్ ఎడ్యుకేటర్ ఆరోగ్య విద్య బోధిస్తూ ""సర్వేంద్రియానం నయనం ప్రధానం"" అనే నినాదం తో గ్రుడ్డితనమును నివారించుట మరియు కళ్ళను శుభ్రంగా ఆరోగ్యవంతంగా ఉండుట గురించి తెలుపుతూ, పోషకాహారము తినాలని విటమిన్ ఏ ఎక్కువగా ఉండే పాలు, గ్రుడ్లు, చేపలు, ఆకుకూరలు, పసుపు పచ్చని పండ్లు బొప్పాయి ,మామిడి, ఆరంజ్, క్యారెట్, మునగాకు, కరివేపాకు ఎక్కువగా తినాలని ముఖ్యంగా గర్భవతులు పోషకాహారము తిన్నప్పుడే పుట్టబోయే బిడ్డకు ఎలాంటి వైకల్యం లేకుండా జన్మిస్తారని కండ్ల కలక వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ కళ్ళు దానం చేయుట గురించి తెలిపారు పిల్లలు పెద్దలు కంటి చూపులో ఏదైనా తేడా అనిపించినప్పుడు కంటి పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలి తద్వారా వైకల్యం రాకుండా ఉండుటకు తోడ్పడును ఈ కార్యక్రమంలో హెచ్ఎం, టీచర్లు, సిహెచ్ అనురాధ, ఏఎన్ఎం లక్ష్మి, ఆశాలు రాజేశ్వరి, జయమ్మ, భారతీ, మొబీనా పాల్గొన్నారు

డ్రాప్ అవుట్ పిల్లలను తిరిగి బడిలో చేర్పించాలి

విశాలాంధ్ర -చిన్న గొట్టిగల్లు : చిన్న గొట్టిగల్లు మండలం సచివాలయం నందు డ్రాప్ అవుట్ పిల్లల గురించి సచివాలయ సిబ్బంది కి చిన్నగొట్టిగల్లు మండలంలో ని డ్రాప్ అవుట్ పిల్లల గురించి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఫలితాలను గురించి ఈ విద్యాసంవత్సరంలో 2023-24 ఇప్పటివరకు మన మండలాలలో డ్రాప్ అవుట్ పిల్లలను తిరిగి బడిలో చేర్పించాలి. అని సూచికగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది .ఇందులో భాగంగా బడి ఈడు పిల్లల అందరిని నూరు శాతం బడిలో చేర్పించాలి .ఈ విద్యాసంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేసింది .గ్రామ వార్డు సచివాలయ కేంద్రంగా వాలంటీర్లకు ప్రత్యేకంగా ఐదు సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలు బడుల్లో ఉండాలి. అని తెలిపారు. వాలంటీర్లకు సచివాలయ సిబ్బందికి ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహణలో అసలు బడిలో చేరని డ్రాప్ అవుట్ బాల కార్మికులకు ను గుర్తించి వారి కోసం ప్రత్యేక వెన్ రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించాలి. పిల్లలను బడిలో చేర్పించడం ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరించాలి అని తెలిపారు ఈ విధంగా చేయాలి అని డిఎల్‌డిఓ సుశీల దేవి, ఎంపిడి ఓ దేవేంద్రబాబు, ఎంఈఓ సత్యనారాయణ తెలిపారు.

ఆదరించండి అందుబాటులో ఉంటా

తుడా చైర్మన్ : చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - పాకాల : చంద్రగిరి నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని చూరగొన్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తనకు ఒక అవకాశం ఇవ్వాలని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. గురువారం పాకాల మండలంలోని పెద్దరామాపురం గ్రామపంచాయతీలో మోహిత్ రెడ్డి గడపగడపకు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. యనమల వారి పల్లి , యనమల వారి పల్లి హరిజనవాడ , యల్లంపల్లి, వెంకట రామాపురం ,శాఖమూరి ఇండ్లు, చిగరపల్లి ,చిగరపల్లి హరిజనవాడ ,పెద్దరామాపురం ఇప్పకాలవ గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వ పనితీరు పట్ల సంతృప్తిగా ఉన్నారా అంటూ ప్రశ్నించారు. సమస్యలపై ఆరా తీసి ప్రజల నుంచి వచ్చే వినతులను అప్పటికప్పుడే పరిష్కరించారు. పెద్దరామాపురం గ్రామపంచాయితీ లో5.88 కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలియజేశారు .రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో జరగని అభివృద్ధి చంద్రగిరిలో చేపట్టిన ఘనత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికలలో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

ముక్కంటి సేవలో మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి తనయులు బియ్యపు ఆకర్షరెడ్డి ఈయనకు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి వచ్చే భక్తుల కోసం మహారాష్ట్ర ప్రభుత్వం తరపున కాటేజీలు నిర్మించాలని అంజూరు శ్రీనివాసులు విన్నవించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ తమ ప్రభుత్వంతో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు రమాప్రభ, ప్రత్యేక ఆహ్వానితులు చింతామణి పాండు, జూలకంటి సుబ్బారావు, వైసీపీ నేత కొండూరు నంద, వెంకటసుబ్బయ్య, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతోనే చంద్రబాబు అక్రమ అరెస్టు: బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: రాజకీయ కక్షతోనే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేశారని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపించారు. తొట్టంబేడు మండలం తాటిపర్తి పంచాయతీ కల్లిపూడిలో గురువారం 'బాబుతో నేను' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హాజరయ్యారు. కల్లిపూడి వాసులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, క్లస్టర్ ఇన్చార్జ్ రావిళ్ల మునిరాజా నాయుడు, ప్రతాప్ రెడ్డి, శంకర్ నాయుడు, మాజీ సర్పంచ్ బత్తి రెడ్డి, ఈశ్వరరెడ్డి, మాజీ ఎంపీటీసీ మునికృష్ణా రెడ్డి, కాటారెడ్డి, వెంకటేశులు,సుబ్రహ్మణ్యం, శంకర్, బాబు, గురప్ప, కమలనాథ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత స్థానం : ఆర్డీఓ

విశాలాంధ్ర - గూడూరు : విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్ అన్నారు. గురువారం గూడూరు రెండోపట్టణ పరిధిలోని తిలక్ నగర్ ఐటిఐ కళాశాలలో కాన్వొకేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆర్డీఓ కిరణ్ కుమార్ హాజరయ్యారు. డీఎల్టీసీ, ఐటిఐలో నేషనల్ ఒకేషనల్‌లో ఉత్తీర్ణత సాధించి కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఆర్డీఓ చేతులమీదుగా సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆర్డీఓ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుంటే ఏ స్థాయికైనా వెళ్ళొచ్చన్నారు. చదువుతో జ్ఞానం వస్తుందన్నారు. జీవితంలో పైకి రావాలనే తపన నేర్పుతుందన్నారు. మంచి మార్కులతో ముందుకెళితే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అతిథులు కెవిఎస్. ప్రసాద్ రావు, పళని మురుగన్, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీరామ కళాశాలలో ఉచిత రక్తపరీక్షల వైద్య శిబిరం

విశాలాంధ్ర - రేణిగుంట : శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో ఉచిత రక్తపరీక్షల వైద్య శిబిరంను కళాశాలలో ఏర్పాటు చేశారు. రేణిగుంట మండలం కరకంబాడీ తిరుపతి రహదారి శ్రీరామ ఇంజనీరింగ్ కాలేజ్ లో గురువారం జాతీయ సేవ విభాగం మరియు తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, ప్రేవియా హెల్త్ వారి ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం లో కళాశాల కు చెందిన విద్యార్థులు, సిబ్బంది మరియు అన్నాస్వామిపల్లె గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ శిబిరం లో ప్రజలకు లివర్, కిడ్నీ, థైరాయిడ్ మరియు వివిధ రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పాల్గొని ఇలాంటి సేవ కార్యక్రమాలు చెయ్యటంలో శ్రీరామ ఇంజనీరింగ్ కాలేజ్ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. జయచంద్ర మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తున్న తుడా అధ్యక్షులు మరియు శ్రీరామ యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మన్నెం. రామసుబ్బారెడ్డి, మన్నెం. అరవిందుకుమార్ రెడ్డి, వివిధ విభాగ అధిపతులు, జాతీయ సేవ విభాగం అధికారి యెస్. చక్రి శ్రీధర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల పాఠశాలలో మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర-నారాయణవనం : మండల కేంద్రంలోని నారాయణవనం మండల పరిధిలో ఉన్న కొండల చెరువు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. సచివాలయాలకు సంబంధించిన తేదీ12-10-2023 నా కొండలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల. నందు నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచ్ వైస్ చైర్మన్లు వార్డ్ కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు గృహసారథులు కన్వీనర్లు అందరూ ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ఈ క్యాంపు కార్యక్రమంలో పాలొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము నందు ప్రజలు అనేకమంది ఆరోగ్యపరిచులు చేసుకున్నారు గైనకాలజిస్ట్ ఆర్థోపెడిక్స్ పీరియాటిక్ (చిన్నపిల్లల వైద్యులు) జనరల్ కళ్ళు పరీక్ష డాక్టరు వారిచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరీక్షలు చేసుకున్న వారికి ఉచితముగా మందులు అందించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము పేదల పాలిట శ్రీరామరక్ష అని పేదలందరికీ ఉచిత మెరుగైన వైద్యము అందుబాటులో ఉండాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలని మంచి ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకమే జగనన్న ఆరోగ్య సురక్ష అని ఎంపీపీ దివాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దివాకర్ రెడ్డి. మండల కన్వీనర్ సొరకాయలు. డిసిసి డైరెక్టర్ ఊరప్ప. సర్పంచ్. వైయస్సార్సీపి సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి. డాక్టర్ దర్శిత్ రాజ్. ఏఎన్ఎంలు సచివాల సిబ్బందిలో. ప్రజలు దత్తిదిరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపుపై మరో బషీర్ బాగ్ ఉద్యమం తప్పదు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పెంచిన విద్యుత్ చార్జీలపై వైసీపీ సర్కార్ వెనక్కు తగ్గకుంటే మరో బషీర్ బాగ్ ఉద్యమం తప్పదని వామపక్ష పార్టీల నాయకులు హెచ్చరించారు. పెంచిన విద్యుత్తు చార్జీలకు నిరసనగా శ్రీకాళహస్తి పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో గురువారం వామపక్ష పార్టీ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ బాధ్యుడు గంధం మణి, సీపీఐ (ఎంఎల్) నేత రామిశెట్టి వెంకయ్య సంయుక్తంగా మాట్లాడుతూ... జగన్ అధికారం చేపట్టాక సామాన్యులపై ధరాభారం అధికమైందన్నారు. ముఖ్యంగా కరెంటు చార్జీలు పెంచుకుంటూ పోతూ పేదల నడ్డి విరుస్తున్నాడంటూ మండిపడ్డారు. గడిచిన నాలుగేళ్లలో 40 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత జగన్ కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. జగన్ సర్కార్ ట్రూ అప్ చార్జీలు, అదనపు చార్జీల పేరిట పూటకోసారి విద్యుత్ ఛార్జీలు పెంచి బిల్లు పట్టుకుంటే షాక్ కొట్టేలా చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రానికి తలొగ్గి జగన్ ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలకు ఆజ్యం పోస్తున్నాడంటూ ధ్వజమెత్తారు. పెరిగిన విద్యుత్ చార్జీలను నిరసిస్తూ శుక్రవారం కరపత్రాల పంపిణీ, ఆదివారం స్థానిక పెండ్లి మండపం వద్ద ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మించల శివకుమార్, సీపీఎం నాయకులు పెనగడం గురవయ్య,కుమార్, రాజా,పార్వార్డ్ బ్లాక్ పార్టీ నాయకులు తాలేటి రామచంద్ర పాల్గొన్నారు.

ఇందిరానగర్ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

విశాలాంధ్ర-వరదయ్యపాలెం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఇందిరానగర్ సచివాలయం పరిధిలో ఘనంగా నిర్వహించారు స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష కార్యక్రమం వైద్యాధికారి పి ఉదయ్ కుమార్, డాక్టర్ ద్వైత,డాక్టర్ మీనాక్షి,డాక్టర్ వినీష,కంటి వైద్య నిపుణులు నారాయణ స్వామి మొదలగు ఐదుగురు ప్రముఖ వైద్య నిపుణులచే ప్రజలకు వైద్య సలహాలు సూచనలు ఇచ్చి, అవసరమైన మందులను అందించారు.అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీల కోసం పౌష్టికాహార పదార్థాలను,చిరుధాన్యాల ప్రాధాన్యతను తెలియజేసే బ్యానర్లను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో కడుపులో టీబితో బాధపడుతున్న గోవర్ధనపురంకు చెందిన గిరిజనుడు కన్నావరం సుబ్రహ్మణ్యం అత్యవసర పరిస్థితి పై వైద్య సేవలకు రాగా అతని రిపోర్టర్లను ప్రస్తుత పరిస్థితిని గమనించి ఎరుగైన చికిత్స కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి వెళ్లి వైద్య సేవలు పొందాలని డాక్టర్ మీనాక్షి అతనికి సూచించారు.ఈ కార్యక్రమంలోఎంపీడీఓ సుబ్రహ్మణ్యం,ఎంఈఓ గున్నయ్య,సచివాలయ సిబ్బంది,వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు చూడగానే ప్రజలకు షాక్ కొడుతోంది

మోడీ ఆదేశాలకు లొంగిన జగన్ ప్రభుత్వం -పెంచిన కరెంటు చార్జీలు తక్షణమే తగ్గించాలి -వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్.

విశాలాంధ్ర-తిరుపతి: ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ బిల్లులు చూడగానే ప్రజలకు సాకు కొడుతుందని వామపక్ష పార్టీ నాయకులు వాపోయారు. వామపక్ష పార్టీలు రాష్ట్ర సమితి పిలుపు మేరకు కరెంటు చార్జీల పెంపును నిరసిస్తూ ప్రజా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు అందులో భాగంగానే తిరుపతి నగరం కూరగాయల మార్కెట్లో గురువారం ఉదయం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ. రామానాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి వెంకటరత్నం మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు చెప్పుకొని జగన్ అధికారంలోకి వచ్చి వాళ్ల తండ్రి ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్ సంస్కరణలను తుంగలో తొక్కి మోడీ ప్రభుత్వం ఆదేశాల మేరకు కార్పొరేట్ శక్తులకు అమ్ముడుపోయి నాలుగు సంవత్సరాలలో ఏడు సార్లు పెంచిన చరిత్ర జగన్మోహన్ రెడ్డి దేనని దుయ్యబట్టారు. పెరిగిన విద్యుత్ బిల్లులతో జనం గుగ్గోలు పెడుతున్నారని విద్యుత్ వాడకపోయినా కస్టమర్ చార్జీలు, సర్ చార్జీలు ,ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో బిల్లులిచ్చి ప్రజల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో మీటర్ల కు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదాని కంపెనీకి రెడ్ కార్పొరేట్ పరిచి రైతు మోటార్లకు మీటర్ల బిగించడమే కాకుండా, ఇళ్లకు కూడా స్మార్ట్ మీటర్లు బిగించాలని ఆ కాంట్రాక్ట్ కూడా ఆదాని కంపెనీకే ఇచ్చారని వాపోయారు. స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రజలపై మరింత భారం మోపి విద్యుత్ ఛార్జీలు వసూలు చేస్తారని తెలపారు. జగన్మోహన్ రెడ్డి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల కోసం పనిచేస్తారా నరేంద్ర మోడీ ఆశయాల కోసం పనిచేస్తారా నిరూపించుకోవాల్సిన అవసరం ఏర్పడిందని తెలపారు. 2024లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి విద్యుత్ ఉద్యమంతో ఖచ్చితముగా బుద్ధి చెప్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, నగర కార్యవర్గ సభ్యులు ఎన్ శివ, కేవైరాజా, పద్మనాభరెడ్డి, రామకృష్ణ, విజయ, నవీన్, వినయ్, బాలకృష్ణ ,సురేష్ సిపిఎం నగర కార్యదర్శి టి సుబ్రహ్మణ్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు జై చంద్ర, మాధవ్, వేణు, సిపిఐ (ఎంఎల్) జిల్లా నాయకులు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సారూ...! విధులకు వచ్చేదెపుడో..?

కాసరం సచివాలయ సిబ్బంది తీరుపై విమర్శలు

విశాలాంధ్ర-తొట్టంబేడు : గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసింది. అయితే కొంతమంది సచివాలయ సిబ్బంది ముఖ్యమంత్రి జగన్ ఆశయాలను నీరు గార్చుతున్నారు. వీరి తీరు కారణంగా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోంది. తొట్టంబేడు మండలం కాసరం సచివాలయంలో ఉద్యోగుల తీరు చాలా అధ్వానంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. వారి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కాసరంలో రూ.40లక్షలు వెచ్చించి సచివాలయ భవనం నిర్మించారు. ఈ కార్యాలయంలో 12మంది వరకు ఉద్యోగులు విధులు నిర్వర్తించాలి. అయితే ఏ రోజు చూసినా ఇక్కడ ఇద్దరు లేదా ముగ్గురు మాత్రమే విధుల్లో ఉంటారు. మిగిలిన వారు ఎక్కడ అని అడిగితే ఫీల్డ్ కు వెళ్లారని సమాధానం వస్తుంది. ఏ ఊరుకు వెళ్లారో మాత్రం వారు చెప్పరు. ఇక్కడ పని చేసే సచివాలయ సిబ్బంది ఉదయం కార్యాలయ సమయానికి రావడం బయోమెట్రిక్ వేసి బయటకు వెళ్లి పోవడం అలవాటుగా మార్చుకున్నారు. ఈ సచివాలయం మండల కేంద్రానికి దూరంగా ఉండటంతో ఉన్నతాధికారుల పర్యవేక్షణ కూడా లోపించింది, ఇదే అదనుగా కాసరం సచివాలయంలో పని చేసే సిబ్బంది తరచూ విధులకు దుమ్మా కొడుతున్నారు. వీరు విధులకు రాక పోవడంతో పనుల మీద సచివాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి కాసరంలో సచివాలయ ఉద్యోగులు విధులకు సక్రమంగా వచ్చే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకున్నారు.

గూడూరు ఏరియా ఆస్పత్రిని జిల్లా స్థాయి ఆస్పత్రిగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ఏరియా ఆసుపత్రిని జిల్లా స్థాయి ఆసుపత్రిగా రూపుదిద్దేందుకు మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వరప్రసాదరావు తెలిపారు. గురువారం గూడూరులోని ఏరియా ఆసుపత్రిలో ఆ ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే వరప్రసాదరావు ఆస్పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. అందులో భాగంగా పలు కట్టడాలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. వీలైనంత త్వరలో వాటిని పూర్తిచేసి ప్రజలకు వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గూడూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట నియోజకవర్గాలకు సంబంధించి ప్రధాన ఆసుపత్రిగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఉండడంతో ఈ ఆసుపత్రిని జిల్లా స్థాయి ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్, సూపరింటెండెంట్ షరీనాబేగం, రాజా, ఆసుపత్రి వైద్యులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో

గరుడ వాహనం సాయంత్రం 6.30 గంటలకే

వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రుల దర్శనాలు రద్దు - ఆర్జిత సేవలు రద్దు

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబరు 15 నుండి 23వ తేదీ వరకు జరుగనున్న నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అక్టోబరు 19న జరుగనున్న గరుడవాహనసేవ దర్శనాన్ని ఎక్కువ మంది భక్తులకు కల్పించాలనే ఉద్దేశంతో రాత్రి 7 గంటలకు బదులుగా సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభించాలని టీటీడీ నిర్ణయించింది. అదేవిధంగా, ఎక్కువ మంది సామాన్య భక్తులకు మూలమూర్తి దర్శనం కల్పించేందుకు వీలుగా ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన గరుడసేవను దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు ముందురోజు నుండే గ్యాలరీల్లో నిరీక్షిస్తుంటారు. వారి సౌలభ్యం మేరకు టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది. ఆగమశాస్త్రం ప్రకారం సూర్యాస్తమయం తరువాతే రాత్రి వాహనసేవ నిర్వహిస్తారు. కాగా, అక్టోబరు 19న సాయంత్రం 6.15 గంటలకు సూర్యాస్తమయం అవుతుంది. ఆ తరువాత సాయంత్రం 6.30 గంటలకు గరుడసేవ ప్రారంభమవుతుంది. గతంలో రాత్రి 9 గంటలకు గరుడసేవ ప్రారంభమవుతుండగా, ఆ సమయాన్ని రాత్రి 7 గంటలకు మార్చారు. ప్రస్తుతం ఆగమ సలహామండలి నిర్ణయం మేరకు గరుడసేవ సమయాన్ని అరగంట ముందుకు మార్చడం జరిగింది.కాగా, బ్రహ్మోత్సవాల్లో ఎక్కువ మంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించేందుకు వీలుగా ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. శ్రీవారి ఆలయంలో అష్టదళపాదపద్మారాధన, తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. ముందస్తుగా ఆర్జిత బ్రహ్మోత్సవం సేవా టికెట్లు బుక్ చేసుకున్న భక్తులను నిర్దేశిత వాహనసేవకు మాత్రమే అనుమతిస్తారు. అక్టోబరు 14న అంకురార్పణ కారణంగా సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది.బ్రహ్మోత్సవాల నేపథ్యంలో అక్టోబరు 14 నుండి 23వ తేదీ వరకు వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రుల ప్రత్యేక ప్రవేశ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది.

చంద్రబాబుకు అండగా నిలుద్దాం

-టీడీపీ నేత నెమళ్లూరు బుజ్జి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు అండగా నిలుద్దామని ఆ పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్లూరు సుబ్రహ్మణ్యం (బుజ్జి) కోరారు. శ్రీకాళహస్తి పట్టణం 55వ పోలింగ్ బూత్ పరిధిలో గురువారం 'భవిష్యత్తుకు గ్యారంటీ- ఇది బాబు గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్-6 సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియచేశారు. అలాగే చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ప్రజలకు వివరించారు. రాజకీయ కక్షతోనే జగన్ ప్రభుత్వం ఇలా చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని శ్రీకాళహస్తిలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో 55 వ బూత్ ఇంచార్జి పూల శేఖర్, టీడీపీ నాయకులు గంగనపల్లి రమేష్ బాబు, పసుపులేటి శంకరయ్య, మిఠాయి క్రిష్ణయ్య, రమణయ్య, ప్రభ, భారతి, సంపూర్ణ, నాగరత్న, నూరి, పద్మమ్మ, వనమ్మ, మీర్జామ, విమలమ్మ, చంద్రశేఖర్, ముని వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి కుటుంబానికి ఆరోగ్యం

విశాలాంధ్ర -తిరుపతి : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి కుటుంబ సభ్యులకు మంచి ఆరోగ్యం లక్ష్యంగా ఏర్పాటు చేసిన సురక్ష క్యాంపులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష కోరారు.తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 47 డివిజన్ జర్నలిస్ట్ కాలనీ, ఎర్రమిట్ట లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ లో గురువారం నగర మేయర్ డాక్టర్ శిరీష పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వైద్యం కోసం పేదవాళ్లు అప్పులు పాలయ్యే పరిస్థితి రాకూడదని, ఆరోగ్య సురక్ష క్యాంప్ ద్వారా చికిత్సలను అందిస్తున్నామని చెప్పారు.

తిరుపతిలో కార్ కేర్ స్టూడియో ప్రారంభం

విశాలాంధ్ర -తిరుపతి క్రైమ్: చికాగో ఆధారిత కార్ కేర్ కంపెనీ, శ్రీసాయి ఆటోస్పా భాగస్వామ్యంతో కో-బ్రాండెడ్ కార్-కేర్ స్టూడియోని తిరుపతిలో కార్ కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సాజన్ మురళి పురవంగ గురువారం ప్రారంభించారు. స్థానిక రేణిగుంట రోడ్డులోని కొంక చెన్నయ్య గుంట ఏర్పాటుచేసిన షోరూం వద్ద ఆయన మాట్లాడుతూ అత్యాధునిక టర్టిల్ వాక్స్, డిటైలింగ్ టెక్నాలజీలు, అధిక అర్హత కలిగిన, శిక్షణ పొందిన సేవా సిబ్బందితో కూడిన టర్టిల్ వాక్స్, కార్ కేర్ స్టూడియో తిరుపతిలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యుత్తమ ప్రీమియం నాణ్యత గల కారు డిటైలింగ్ సేవలను అందించాలని లక్ష్యంగా శ్రీసాయి ఆటోస్పాతో భాగస్వామ్యం చేసుకున్నామని, దీని ద్వారా ఈ ప్రాంతంలో మంచి కార్ కేర్ సేవలు వినియోగదాలకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. శ్రీసాయి ఆటోస్పా యజమాని పార్థ సాయి మాట్లాడుతూ, "శ్రీ సాయి ఆటోస్పాలో వినియోగదారుల మనలను పొందేందుకు కృషి చేస్తామన్నారు. కార్ల సంరక్షణలో గ్లోబల్ లీడర్‌తో భాగస్వామ్యం సంతోషంగా ఉందన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమనాదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని సత్కరించిన నేదురుమల్లి

విశాలాంధ్ర - వెంకటగిరి : తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తి వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలోని భవనమునకు విచ్చేసిన సందర్భంగా పోలేరమ్మ అమ్మవారి కండువా కప్పి అమ్మవారి చిత్రపటం ఇచ్చి సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అనంతరం సమన్వయంతో పోలేరమ్మ జాతరను విజయవంతం చేయడానికి సహకరించిన ఆహ్వాన కమిటీ మెంబర్ల అయినా డాక్టర్ కళాధర్ డాక్టర్ గోపాల్ పోలేరమ్మ అమ్మవారి కండువా కప్పి అమ్మవారి చిత్రపటం ఇచ్చి సత్కరించారు.

15నుంచి దేవీ నవరాత్రి మహోత్సవాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి పట్టణంలోని కనకాచలంపై వెలసిన కనకదుర్గ ఆలయంలో ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకు దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ కార్యనిర్వహణా ధికారి కేవీ సాగర్ బాబు తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలోని గురుదక్షిణామూర్తి సన్నిధిలో గురువారం దేవీ నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 21న దుర్గాష్టమి, 22న మహర్నవమి, 23న విజయ దశమి వేడుకలు నిర్వహిస్తామన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ఒక్కో రోజు ఒక అలంకరణ చేస్తామన్నారు. ముక్కంటి ఆలయ ఆధ్వర్యంలో నిర్వహించే నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ గోడపత్రికలను ఆవిష్కరించిన వారిలో ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు ఉన్నారు.

బంగారు పేటలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి మునిసిపాలిటీ లోని బంగారు పేట సచివాలయం పరిధిలోని 1వ వార్డు,2వ వార్డు లో ఐదవ రోజు గడప గడప కు మన ప్రభుత్వం రాష్ట్రంలో పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం జగన్ దే....మన రాష్ట్రలి కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు మరియు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్తనేదురుమల్లి రాంకుమార్ రెడ్డి పేర్కొన్నారబంగారు పేట సచివాలయం 1వ,2వ వార్డు వార్డు పరిధి లో ఉదయం 6:30 గంటలకు ఆయన గడప గడపకు తిరుగుతూ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం, ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించడమే లక్ష్యంగా గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకి వస్తున్నానని రామ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా వాటిలోని పలువురు ప్రజలు వార్డ్ లోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు ప్రతి ఒక్క సమస్యను తన శక్తి మేరకు విధంగా అధికారులతో చర్యలు చేపడతానని తెలిపారు .సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయంటూ జనం మెచ్చుకోలు.దుష్ట చతుష్టయం ఎన్ని ఆరోపణలు చేసిన 2024లో జగనన్నకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఏపి రాష్ట్ర సీనియర్ ఫుట్‌బాల్ జట్టులో జేకబ్

విశాలాంధ్ర - తిరుపతి : మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో అక్టోబర్ 13 నుంచి జరిగే జాతీయ సీనియర్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ (సంతోష్ ట్రోఫీ)లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ సీనియర్ పురుషుల జట్టులో తిరుపతి నగరానికి చెందిన కె.జేకబ్ హెరాల్డ్ హర్షిత్ ఎంపికయ్యారు. డాక్టర్ బి.ఎస్.నోయల్ వినోద్, భారతిల కుమారుడు జేకబ్ ఎస్.వి.సి.ఇ కళాశాలలో బి.టెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. తండ్రి స్వయానా ఫుట్‌బాల్ క్రీడాకారుడు అవ్వడంతో చిన్ననాటి నుంచి ఫుట్‌బాల్‌పై మక్కువ పెంచుకున్నాడు. కోచ్‌లు వెంకటరాములు, రాజు, వినోద్, ఇతర సీనియర్ క్రీడాకారుల పర్యవేక్షణలో క్రీడలో మెలకువలు నేర్చుకున్నాడు. డైనమోస్ ఫుట్‌బాల్ క్లబ్ ఫుట్‌బాల్ సంఘం, రాష్ట్ర సంఘం వారి ప్రోత్సాహంతో మరింతగా రాణిస్తానన్నారు.

2023 క్రికెట్ వరల్డ్ కప్ ఫేవరెట్ ఇండియా నే

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : ప్రస్తుతం మన దేశంలో జరుగుతున్న పురుషుల క్రికెట్ ప్రపంచ కప్ 2023 ఫేవరెట్ ఇండియా నే అని థమ్స్ అప్, కోకో కోల కంపెనీ సీనియర్ కేటగిరి డైరెక్టర్ టిస్ కాండేనే తెలిపారు. టీమిండియాను మరింత ఎంకరేజ్ చేయడంలో భాగంగా ప్రముఖ హీరో షారుఖ్ ఖాన్ తో కలిసి తంసప్ కంపెనీ ఓ లఘు ఫిల్మును రూపొందించింది. ఆ లఘు ఫిలిం విడుదల సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం స్వదేశంలో జరుగుతున్న వరల్డ్ కప్ లో టీం ఇండియా ఫేవరెట్ గా బరిలో దిగడం సంతోషకరమన్నారు. వారిని మరింత ప్రోత్సహించేందుకు, థమ్సప్ ప్రియుల మద్దతును కూడగట్టేందుకు ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా క్రికెట్ అభిమానుల మద్దతు మరింత కూడా గట్టి, టీమిండియా సభ్యులకు మరింత ఉత్సాహం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుకేష్ నాయక్,, ఆ కంపెనీ ప్రతినిధులు, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

పుదిపట్ల పంచాయతీ లో పులివర్తి నాని

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం, పుదిపట్ల పంచాయితీ పుదిపట్ల గ్రామంలో చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని చేపట్టిన "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" 38వ రోజు కార్యక్రమం కొనసాగుతుంది. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పులివర్తి నానికి ఘన స్వాగతం పలికారు.అడుగడుగునా ప్రజలు పులివర్తి నానికి బ్రహ్మరథం పడుతున్నారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలుకుతున్నారు. పులివర్తి నాని సమస్యలు సేకరిస్తూ... భరోసా కల్పిస్తూ... ముందుకు సాగుతున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి రూరల్ మండల ఈశ్వర్ రెడ్డి, పేరూరు శ్రీను , వెంకటేష్,ముని క్రిష్ణా రెడ్డి, వేమూరు మధు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సామూహిక గృహ ప్రవేశాలను

లైవ్‌లో వీక్షిస్తున్నాం: నేదురుమల్లి

విశాలాంధ్ర - వెంకటగిరి : సామర్లకోటలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొననున్న ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పేదంటే అక్కచెల్లెళ్లకు ఇల్లు అందిస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా అధ్యక్షులు వెంకట నియోజకవర్గ సమన్వయకర్త గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సీఎం ప్రోగ్రాంను నాయకులు, కార్యకర్తల తో కలిసి నేదురుమల్లి నివాసంలోని భవన్ లో లైవ్ లో వీక్షించారు ఈ సందర్భంగా రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దసరా నాటికి రాష్ట్రంలోని అన్ని జగనన్న కాలనీలో గృహప్రవేశాలు జరుగుతాయని తెలిపారు.